

మణిపూర్ ఘటనపై నిరసనల వెల్లువ ...4లో




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 24 | జూలై | 2023 | పేజీలు : 4


# లకారం ట్యాంక్‌బండ్‌పై మరో అద్భుతం





**అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు తొలగింపు**
**రూ.10 కోట్లతో పనులు వేగిరం**
**పనులు పరిశీలించిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం, జూలై 23(మనం బ్యూరో)** : ఖమ్మం నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం లకారం ట్యాంక్ బండ్ లో మరో అద్భుతం ఆవిష్కరణ కాబోతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రెండు లకారం ట్యాంక్ బండ్ ల మధ్య ఉన్న మురుగు కాల్వను శుభ్రం చేసి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు తొలగించి నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సుందరీకరణ పనులు చేపట్టారు. దీర్ఘ కాలంగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ కార్యాచరణ చేపట్టారు. వర్షం నీరుతో నిండి, మురుగు గా ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజల కష్టాలను శాశ్వతంగా పారద్రోలాలని సంకల్పించిన మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి అందుకు అవసరం అయ్యే రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారు. అట్టి నిధులతో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్, మిని లకారంల మధ్య మురుగుకు శాశ్వతంగా చెక్ పెట్టనున్నారు. అందుకు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఖమ్మం వైరా రోడ్డు 4లో..

# పార్టీ గెలుపునకు కృషి చేయాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**నియోజక వర్గ, మండలాల వారీగా ఇంఛార్జిల నియామకం**



**ఖమ్మం, జూలై 23(మనం బ్యూరో)** : నూతనంగా నియామకమైన ఇంఛార్జిలు పార్టీ గెలుపునకు కష్ట పడి పని చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సూచించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లతో కలిసి ఖమ్మం జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు, మండలాల వారీగా ఇంఛార్జిలను నియమించారు. అనంతరం వారితో నిర్వహించిన సమావేశంలో పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు కొత్త ఇంచార్జీల నియామకం జరిగిందని తెలిపారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పించబడుతుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్ట పడి పని చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షులు వారి బాధ్యతలు నిర్వహిస్తూ తమ మండలంలో ఇంచార్జీలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బేషాజాలు లేకుండా ఒకరిని ఒకరు సమన్వయ పరుచుకుంటూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని దిశా నిర్దేశం చేశారు.

**నియోజకవర్గ ఇంచార్జీలు వీరేః**

పాలేరు మడుపల్లి భాస్కర్ గౌడ్, ఖమ్మం పసుపులేటి దేవేందర్, మధిర వడ్డే నారాయణరావు, వైరా యర్రం బాలగంగాధర్ తిలక్, సత్తుపల్లి పుచ్చకాయల వీరభద్రం నియమితులయ్యారు.

**మండలాల వారీగా ఇన్‌చార్జిలు...**

తిరుమలాయపాలెం బొడ్డు బొందయ్య, ఖమ్మం రూరల్ లకావత్ సైదులు నాయక్, కూసుమంచి మహ్మద్ అస్గర్, నేలకొండపల్లి మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పాలకుర్తి నాగేశ్వరరావు, నల్లమల సత్యంబాబు, దొబ్బల సౌజన్య,మలీదు వెంకటేశ్వరరావు, 4లో..

# మైనారిటీలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం**
**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**హర్షం వ్యక్తం చేస్తూ మైనార్టీల తరుపున**
**కేసీఅర్ కి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు**



**ఖమ్మం, జూలై 23(మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి అందజేస్తున్న విధంగానే అర్హులైన మైనార్టీ వర్గాల వారికి పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర మైనారిటీల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు దివ్యంగులకు సైతం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన దరిమిలా నేడు మైనార్టీ వర్గానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని కులాలను మతాలను గౌరవిస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమానంగా సంక్షేమాన్ని అందిస్తున్నారని తెలిపారు. మైనారిటీ వర్గాల వారి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సహనాన్ని పరీక్షించొద్దు

### – హామీల అమలు, చట్టబద్ధ హక్కుల కోసమే కార్మికులు పోరాడుతున్నారు
### – సమ్మె నివారణ చర్యలు చేపట్టండి
### – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 23 (మనంప్రతినిధి):** న్యాయమైన డిమాండ్ల పరిస్కారంకోసం రాష్ట్ర వ్యాపితంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, కార్మికుల సమ్మె ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేస్తూ వారి సహనాన్ని పరీక్షించొద్దని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కోతగూడెం పట్టణంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన శిబిరాన్ని ఆదివారం సందర్శించి కార్మికులనుద్దేశించి మాట్లాడారు. 18 రోజులుగా సమ్మె జరుగుతుంటే ప్రభుత్వ పెద్దలకు పట్టదా అని ప్రశ్నించారు. కనీస వేతనాలు, పనిభద్రత, జీవోలు, చట్టబద్ద హక్కుల అమలునే కార్మికులు కోరుతుంతున్నారేగాని వారివి గొంతెమ్మ కోర్కెలు కాదని అవి రాష్ట్ర ముఖ్యమంత్రి పరిధిలోనివేనని అన్నారు. కార్మికుల శ్రమకు ఏ ప్రభుత్వమైనా ప్రతిఫలం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఉద్యమాలను నిర్లక్ష్యం చేసి కార్మికులకు దూరం కావద్దని, కేవలం గ్రామపంచాయతీ కార్మికుల



ఉద్యమమనుకుంటే పొరపాటేనని, భవిష్యత్తులో ఈ ఉద్యమం ఇతర రంగాలకు విస్తరిస్తుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని పేర్కొన్నారు. శిబిరాన్ని సాదర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిపియు జేఏసీ నాయకులు వున్నారు.

# ఆర్యవైశ్యుల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు జులై 23 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం వెంకటేశ్వర్ల స్వామి ఆలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమ భవనానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. అన్నారు మొదటి వితడ లో 50 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు మిగతా నిధులు కూడా త్వరలోనే మంజూరు అవుతాయని ఆయన అన్నారు, అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాజకీయంగా సామాజికంగా న్యాయం చేస్తున్నారు అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు,ఆర్యవైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు సామాజిక సేవలోను ముందు ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, పినపాక బి ఆర్ఎస్ నాయకులు కోలేటి భవాని



శంకర్,మణుగూరు మండలం మహాసభ అధ్యక్షులు కొత్తగుండ్ల రామచంద్ర రావు,జిల్లా ఉపాధ్యక్షులు వందనపు సత్యనారాయణ, మహంకాళి గోపాలకృష్ణ, భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ మరియు కో చైర్మన్ ఉడత నగేష్ కుమార్, సముద్రాల అనిల్ కుమార్,జి వెంకటేశ్వరరావు ,కార్యవర్గ సభ్యులు ఇల్లందుల వెంకటేశ్వర్లు, కోటగిరి సత్యనారాయణ, ఉప్పుటూరి రాధాకృష్ణ, గొండేల నారాయణ ,పినపాక, కరకగూడెం, అశ్వాపురం అధ్యక్షులు గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, సముద్రాల మస్తాన్ రావు, బచ్చు స్వరాజ్యరావు, గుమ్మడివెల్లి ప్రసాద్,బండారు నరసింహారావు, దింటకుర్తి బ్రహ్మయ్య, వడియాల ప్రభాకర్, పలు మండలాలు, పట్టణాల నుండి ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టడమే లక్ష్యం:

## లంక కొండయ్య

**మధిర, జూలై 23 (మనం న్యూస్):** ఎయిడ్స్ మహమ్మారికి బలికాకూడదు అదే అతని శ్వాస, ధ్యాస, చివరి అంతం వరకు 'ఆశ ' ఆయనే మధిరకు చెందిన మధిర ఆశమిత్ర అవార్డు గ్రహీత ప్రముఖ సామాజిక సేవకుడు బహుముఖ కళా సేవకుడు లంకా కొండయ్య. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఎయిడ్స్ గురించి మాట్లాడాల్సిందే.... ఇందులో భాగంగా మధిర చుట్టూ ప్రక్కల ప్రాంతంల్లో జన సమూహాము బాగా తిరిగే ప్రదేశాలలో పాత గోడల పైన తన స్వంత ఖర్చుతో 'జీవించే హక్కు అందరిది ఎయిడ్స్ అవగాహన మన అందరిది ' అని 'స్టాఫ్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్' అంటూ గోడలపై పెయింటర్ ల ద్వారా గోడలపై ఎయిడ్స్ అవగాహన బులటెన్ లు వ్రాయించినారు. మధిర మెయిన్ రోడ్డు లో విజయవాడ రోడ్డు లో కోల్ స్టొరేజ్ లు వద్ద అవగాహన బులెటెన్ లు వ్రాయుంచి అవగాహనా పరుస్తున్నారు. ఈ సందర్బంగా కొండ య్యా మాట్లాడుతూ నేను అవగాహన చేస్తున్న సమయం లో ఒక అతను ఇంకా ఎయిడ్స్ యాడవుంది అంటాడు, ఇంకో చదువుకున్న మేధావికి ఎయిడ్స్ కరపత్రం ఇస్తే









నాకు వద్దు అని చదవ కుండానే పార వేస్తాడు. అలా అని పై ఇద్దరు వ్యక్తులను హెచ్ఐవి /ఎయిడ్స్ గురించి అడిగితే నాకు పెద్దగా తెలియదు మేము దాని గురించి పట్టించుకొను అంటారు. చాలా మంది యూత్ నేను వారిని అడుగుతున్నప్పుడు ఏమో ఎయిడ్స్ గురించి నాకు తెలియదు అంటారు. అందుకే ఎవరు ఈ జబ్బుభారిన పడ కూడదు అంటూ 25 సంవత్సరాలనుండి అవకాశం దొరికిన సమయంలో హెచ్ఐవి /ఎయిడ్స్ గురించి తన వంతుగా అవగాహన పరిచి బాధితులను ఆదుకోవటం అభినందనియం.నా అవగాహన ప్రచారంనకు సహకరిస్తున్న మధిర నియెజక వర్గ ప్రజలకు ఖమ్మం జిల్లా నాయకులకు అదికారులకూ పోలిస్ శాఖ వారికి , ప్రధానంగా మీడియా రంగం మిత్రులకు ,మా జిల్లా మండలం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హృదయ పూర్వక అభినందనలు అని లంక కొండయ్య తెలియజేస్తున్నారు.

# మైనార్టీలకు లక్ష రుణాన్ని మంజూరు చేయటం పట్ల హర్షం

### –మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 23 (మనంప్రతినిధి):** నిరుద్యోగ మైనారిటీలు 2022–23 సంవత్సరం నందు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వంద శాతం సబ్సిడితో తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఒక లక్ష రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ రుణాల పంపిణీలో 2 లక్షలకు ధరఖాస్తు చేసుకున్న వారందరికి కూడా నిరుత్సాహ పరచకుండా లక్ష రుణాలు అందేలా ప్రభుత్వం తగు చొరవ చూపాలన్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం నేరుగా ఈ రుణాలను జమ చేయాలని ఆయన కోరారు.

# సింగరేణి జేఈ(ఈ అండ్ ఎం) పోస్ట్ ల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 23 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న '14' జేఈ(ఈ అండ్ ఎం) పోస్ట్ ల ను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. ఈ వ్రాత పరీక్ష కు అర్హులయిన '10' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు.శసింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని బసవయ్య సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని బసవయ్య తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం విజిలెన్స్ వివిఎస్ఆర్. శాస్త్రి, డిజిఎం పర్సనల్ ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాల రావు, ఎస్ఓ టు జిఎంసెక్యూరిటీ జే.వేణుమాధవ్, డివై.పిఎం నాగేశ్వర రావు, సీనియర్ పిఓ కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి శారద మరియు ఇతర అధికారులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి సంభాని

**సత్తుపల్లి టౌన్, జులై 23 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి మండల పరిధిలోని క్రిష్టారం గ్రామంలో ఇటీవల మరణించిన తాళ్ళ పద్మకుమారి చిత్రపటానికి మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కనపర్తి కుమారి, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, జొన్నలగడ్డ శ్రీను, బాబూరావు, మెచ్చా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు దోసపాటి శ్రీనివాసరావు, శంకర్ రావు, భూషణం, కడియాల రాములు, పిల్లి పీరయ్య, సుందర రావు, మారాజు శ్రీను, ప్రత్తిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### దూదిపాల సర్వయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన సంభాని



సత్తుపల్లి పట్టణంలోని కల్పతరు రోడ్డు నందు 16వ వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు తండ్రి దూదిపాల సర్వయ్య ఇటీవల మరణించగా ఆదివారం వారి స్వగృహం నందు చిత్రపటానికి సంభాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, జొన్నలగడ్డ శ్రీను ఉన్నారు.

# వైరాలో జరుగు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సు

## ముఖ్య అతిథిగా పాల్గొననున్న మందకృష్ణ మాదిగ

**ఎర్రుపాలెం, జులై 23 ( మనం న్యూస్):** వైరాలో జరుగు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మేకల వరయ్య మాదిగ అధ్యక్షతన ఎర్రుపాలెం మండలం లో పలు గ్రామాలలో మాదిగల తో సమావేశమైన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడారు. మాదిగల జన్మహక్కు అయిన ఎస్సీల వర్గీకరణ సాధన అంతిమ యుద్ధానికి సిద్ధమవుతుందని హైదరాబాద్ కేంద్రంగా జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా సోమవారం వైరాలో జరుగు ఖమ్మం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ వస్తున్నారని జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు ఉపాధి కల్పన అవకాశాలు : ఎంఎల్ఏ సండ్ర

**సత్తుపల్లి జులై 23(మనం న్యూస్):** రాజ్యసభ సభ్యులు హెటిరో సంస్థల అధినేత డా బండి పార్థ సారధి రెడ్డి ఆలోచన మేరకు గ్రామీణ నిరుద్యోగ యువత జీవితాలలో భవిష్యత్తుపై బరోస కలిగించే ధ్యేయంతో, సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతి యువకులకు హెటిరో సంస్థలో ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన జాబ్ మేళా కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని, నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ కోరారు. ఈ కార్యక్రమంలో హీటిరో సంస్థ , జైపాల్ రెడ్డి , సాయిస్ఫూర్తి కళాశాల యాజమాన్యం, కరెస్పాండెంట్ సెక్రెటరీ దాసరి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయకుమార్, ప్రిన్సిపాల్ ,కళాశాల సిబ్బంది, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, డీసీసీబీ డైరెక్టరు గొర్ల సంజీవ రెడ్డి, ఆత్మ చైర్మన్ వనమా వాసు, దాసరి ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, గుండ్ర రఘు, నాయకులూ మేకల నరసింహారావు,పర్వతనేని వేణు, తదితరులున్నారు.





# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చిన్నారి వైద్యానికి రూ. లక్ష ఎల్.ఓ.సి మంజూరు

**సత్తుపల్లి టౌన్, జులై 23(మనం న్యూస్):** నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి బేబీ కీర్తన ఎదుగుదల లోపించటంతో వైద్యం సహాయార్థం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ను అర్థించగా లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చయించారు కొమ్మేపల్లి గ్రామానికి చెందిన పచ్చినీల సురేష్ ,శిరీష దంపతులు వారి కుమార్తె చిన్నారి బేబీ కీర్తన మూడు సంవత్సరాలు వయసు వచ్చిన ఎదుగుదల లోపంతో బాధపడుతుందని తెలపగా, వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్ ఓ సి పథకంలో రూ ఒక లక్ష రూపాయలు మంజూరు చేయించారు. స్వయంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హైదరాబాదు నుండి మంజూరు పత్రాన్ని తీసుకు రాగ సత్తుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాన్ని అందుకున్నారు. వైద్య ఖర్చులకు సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి చిన్నారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.



# చిన్నపాటి చినుకులకే గ్రామాల్లో కనిపించని రహదారులు

## – కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం

**పినపాక, జులై 23(మనం న్యూస్ ) :** గ్రామాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పాలకులు చెబుతున్న మాట. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. గ్రామ అభివృద్ధిలో భాగంగా రహదారుల బాగోగులు పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శిలాఫలకానికే పరిమితమవుతున్నాడని, కాగితాల మీదనే అభివృద్ధి కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం విమర్శించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పినపాక మండలంలోని నారాయణపురం గ్రామంలో రోడ్లను పరిశీలించి పినపాక నారాయణపురం నుండి బందగిరి నగరం వెళ్లే దారి భారీ వర్షాల వలన రోడ్డు మొత్తం బురదమయమై దారుణంగా ఉందని, మూడు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే క్రమంలో ఈ దారి మీదనే ఆధారపడి తమ ప్రయాణాలు సాగిస్తారని ప్రజలు, బడి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధ మహిళలు, వృద్ధులు అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రులకు, ఇతర అవసరాలకు వెళ్లాలన్న తిరిగే పరిస్థితి లేదని అవస్థలు పడుతున్న ప్రజలను పట్టించుకునే నాధుడు కరువాయాడని జన రంజకమైన పాలన కొనసాగించే నాయుడికి ప్రజలు బ్రహ్మరథం పడతారనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల బాగోగుల కోసం వారి అవసరాల్ని తీర్చే క్రమంలో రాజకీయాలని అడ్డుగా పెట్టుకొని గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాలం బుచ్చిబాబు, తాళ్లూరి కాంతారావు, కొండేరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్ర ను విమర్శించే నైతికత పొంగులేటికి లేదు

## మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్



**సత్తుపల్లి జులై 23(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి అభ్యర్థిని ప్రకటించే దమ్ము ధైర్యం పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఉందా అని సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసం పూడి మహేష్ ప్రశ్నించారు. ఆదివారం మధ్యాహ్నం సత్తుపల్లి స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాలుగురు అభ్యర్థులను పెట్టి నాలుగో ఆఫీసులను ఓపెన్ చేసి కాంగ్రెస్ పార్టీ లో పోటీ చేసే అభ్యర్థి ప్రకటించకపోవడంతో ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీత కోల్పోయిందన్నారు. నిన్న జరిగిన సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన ఆరోపణలు అర్థం రహితమని, నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సండ్ర పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ముందు అభ్యర్థి ఎవరో తెలిపి ప్రజల్లోకి రావాలని, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణలు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలే పొంగులేటికి బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టౌన్ పార్టీ అధ్యక్షులు మెన్కార్క్ రఫీ, వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, మేకల నరసింహారావు, వేములపల్లి మధు, చాంద్ బాషా గుండ్ర రఘు, కంటే అప్పారావు, జొన్నలగడ్డ కృష్ణ, మహమ్మద్ అబ్దుల్లా, పర్వత లేని వేణు, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్లో గిరిజన ప్రజలపై హింసకాండను తక్షణమే ఆపాలి

## మోడీ భీరేన్ సింగ్ దిష్టిబొమ్మల దగ్ధం




**తిరుమలాయపాలెం, జులై 23 (మనం న్యూస్) :** మణిపూర్ మారణకాండను ఆపాలని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యూ, పి వై ఎల్ పి డి ఎస్ యు ఆధ్వర్యంలోఆదివారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో మోడీ,భీరేన్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి ఓ డబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజిని మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం డబ్బులు ఇంజన్ పాలన పేరుతోటి గిరిజన ప్రజలను లొంగ తీసుకోవటానికి బానిసలను చేసుకోవటానికి మారణకాండను కొనసాగిస్తూ అమాయక ప్రజలను హత్యలు చేస్తుందని విమర్శించారు. హిందుత్వ పాలనను ప్రవేశపెట్టటానికి కుట్రపూరితంగా మైతే ప్రజలకు రిజర్వేషన్లు కేటాయించిందని ఆమె అన్నారు. దేశభక్తి కలిగిన ప్రజలందరూ కూడా మణిపూర్ హింసకాండ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ, పి వై ఎల్, పి డి ఎస్ యు పాలేరు డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్,పిట్టల రాధమ్మా, గోకినేపల్లి రాధ పులుగుజ్జు ఎల్లమ్మ పూలకాని వరమ్మ, జదిగాల స్రవంతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణకాండను ఆపాలి

## ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి ఝాన్సీలక్ష్మి

**నేలకొండపల్లి, జులై 23(మనం న్యూస్) :** మణిపూర్ మారణకాండను తక్షణమే ఆపాలని ప్రగతిశీల మహిళా సంఘం(పివైఎల్) జిల్లా కార్యదర్శి ఝాన్సీలక్ష్మి డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఆకృత్యాలు, హింసకాండను నిరసిస్తూ పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో మోడీబిరేన్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై దుండగులు అమానవీయమైన ఘటనకు పాల్పడి 80 రోజులు గడిచిన దోషులను శిక్షించడంలో అక్కడి బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకే ప్రజల మధ్య కులం పేరుతో మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ అనాగరిక చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ ఘటనపై యావత్ దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు, యేసుమని, కమలమ్మ పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటన పై నిరసనల వెల్లువ



**ఖమ్మం, జూలై 23(మనం న్యూస్) :** మణిపూర్ అమానుష అత్యాచారాలకు వ్యతిరేకంగా బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ , అత్యాచార బాధితులకు అండగా నిలుస్తూ అంబేద్కర్ చౌరస్తా లో ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఐ), గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. గత ఆరు నెలలుగా మణిపూర్లో మానవహననం , అత్యాచారాలు , గృహ దహనాలు జరుగుతున్నా డబల్ ఇంజన్ ప్రభుత్వం నడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మణిపూర్ మారణకాండ పై ప్రధాని మోడీ నోరు విప్పలేదన్నారు. తక్షణమే మోడీ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో రోజు రోజుకు దురాగాతాలు ఎక్కువయ్యాయని, ఇలాంటి అత్యాచారాలకు , దాడులకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సి.సి.ఏ నాయకులు రవిమారుత్ , కాకి భాస్కర్ , యలమంచిలి రవీంద్రనాథ్ , సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్ , దేవిరెడ్డి విజయ్ , చిర్ర రవి , పీర్ల మధు , తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు వీరభద్రం , రామ్మూర్తి నాయక్ , వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి , సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు , ఆవుల అశోక్ , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి గిరి , అంబేద్కర్ చైతన్య బాట అధ్యక్షులు లింగాల రవికుమార్ , ఎస్.ఎఫ్.ఐ పూర్వ విద్యార్థుల అధ్యక్షులు సుబ్బారావు , బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు నరేందర్ , అడ్వకేట్ లక్ష్మీనారాయణ , ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు సుశీల భాయ్ , ఇండియా బంజారా సేవా సంఘం పి ఓ డబ్ల్యు మహిళా సంఘం నాయకులు శిరోమణి , ఝాన్సీ , జానకి , నిర్మల , మంగతాయి , ఎంపిజె నాయకులు అబ్దుల్ రెహమాన్ , జమీల్ , ఖాసిం , కెవిపిస్ జిల్లా అధ్యక్షులు నందిపాటి మనోహర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ , టిటిఎఫ్ బాలకృష్ణ , విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



**తొర్రూరు జూలై 23 (మనం న్యూస్):** బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జెడ్పి ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉద్యోగి చీనూరి వెంకటయ్య మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జడ్పీ ఫ్లోర్ లీడర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకునే విధంగా చొరువ తీసుకుంటామన్నారు. వెంకటయ్య మృతి తీరని లోటు అన్నారు.పరామర్శించిన వారిలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,స్థానిక 13 వ వార్డు కౌన్సిలర్ గుగులోతు శంకర్,వెలికట్ట సర్పంచ్ పోసాని పుష్పలీల,గ్రామ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, పబ్బాల రాము, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపేందర్ రెడ్డి, పీడీలు చెడుపాక ఐలయ్య,సతీష్,ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను అవమానించిన ప్రభుత్వం



**తొర్రూర్, జూలై 23 (మనం న్యూస్):** చర్చలు అని పిలిచి అధికారులు లేరనే సాకుతోనే అవమానం చేసారని భారత కార్మిక సంఘాల సమాక్య( జీజ్టం )జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి రవి అన్నారు. 18వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె శిబిరం వద్ద ఒంటి కాలు పై నిలబడి చెవిలో పువ్వుతో వినుతన నిరసనను గ్రామపంచాయతీ సిబ్బంది తెలియజేశారు. కార్మిక వర్గం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అది బాధ్యతారాహిత్యమని కార్మికుల మనోభావాలు దెబ్బతీశాయని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ 60 వేతనాలు ఇవ్వాలని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని వేలాదిమంది కార్మికులు తరలి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు. సిపిఐ( ఎంఎల్) ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడి వేషరతుగా కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కార్మికులు చేసే న్యాయమైన పోరాటాలన్నీ పూర్తి మద్దతిస్తామని తెలిపారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, దళిత ఉద్యోగుల సమాఖ్య నాయకులు మహంకాళి బుచ్చయ్య సోమారపు ఐలయ్య, జనసేన నాయకులు, బిఎస్పి నాయకులు తదితరులు సంఘీభావాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. గాదరబోయిన సంతోష్, పాడియా బీకు,రాజు,రామ్ రెడ్డి,యాకయ్య వెంకటమ్మ లక్ష్మి నాగమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# లకారం ట్యాంక్‌బండ్‌పై....

(మొదటి పేజీ తరువాయి)

వద్ద గల నాగార్జున ఫంక్షన్ హాల్ నుండి చెరువు బజార్ మజీద్ వరకు రూ.10 కోట్లతో దాదాపు 1.8 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేరు వేరుగా వెళ్లేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టారు. అనేక సంవత్సరాల నుండి వర్షపు నీరు, మురుగు కలిసిపోయి నిల్వ ఉండడం వల్ల అత్యంత దుర్గంధ భరితంగా మారి, ప్రజలు అనారోగ్యం బారిన పడిన ఘటనలు అనేకం. దీనికి జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాశ్వత పరిష్కారంగా అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ ద్వారా ఇట్టి సమస్యలకు చెక్ పెట్టనున్నారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా వేరు వేరు గా వెళ్లిన మురుగు ప్రకాష్ నగర్ వద్ద గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్‌టిపి) కి వెళ్లి, అక్కడ శుద్ధి చేయబడుతుంది. మరో పైప్ లైన్ ద్వారా వెళ్లిన వర్షపు నీరు నేరుగా మున్నేరు లో కలువనున్నాయి. ఈ ప్రక్రియతో పొల్యూషన్ రహితంగా ఎక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వర్షపు నీరు, మురుగు నిల్వలు లేకుండా శుభ్రపడనున్నాయి. పై భాగంలో ప్రజలకు ఆహ్లాదం పంచే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఖమ్మం త్రీ టౌన్ లో ఇప్పటికే అద్భుతంగా గోళ్ళపాడు ఛానల్ పై తీర్చిదిద్దిన పార్కులు, ఓపెన్ జిమ్ లు, ప్లాంటేషన్ , వివిధ క్రీడలను ఇక్కడ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మం రెండు లకారం ట్యాంక్ బండ్ మధ్యలో కొనసాగుతున్న ఆయా డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం మా బాధ్యత అని, దీర్ఘకాలికంగా అనేక రోగాలకు నెలవైన ఈ మురికి కూపం మరో మూడు నెలల కాలంలోనే అద్భుతంగా అభివృద్ధి చేసి సుందరీకరిస్తామని మంత్రి పువ్వాడ తెలిపారు. క్రీడా వసతులు, మినీ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# పార్టీ గెలుపునకు కృషి..

(మొదటి పేజీ తరువాయి)

బి యచ్ రబ్బాని,గుడిపుడి సురేష్, ముదిగొండ అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని కందుల వీరబాబు, బోనకల్ మట్టా రవీందర్ రెడ్డి, మధిర బండారు నరసింహారావు, ఎర్రుపాలెం పారుపల్లి విజయ్ కుమార్, సింగరేణి (కారేపల్లి )బానోత్ రామూర్తి నాయక్, జూలూరుపాడు మాట్టూరి కృష్ణారావు, ఏనుకూరు కిలారు అనిల్ కుమార్, కొణిజర్ల వేముల కృష్ణప్రసాద్, వైరా కూరపాటి కిషోర్, తల్లాడ తోట జనార్ధన్, కల్లూరు వడ్లమూడి కృష్ణయ్య, పెనుబల్లి తుమ్మూరు లక్ష్మారెడ్డి, సత్తుపల్లి కొండూరి కిరణ్, వేంసూర్ అలావత్ వెంకటేశ్వరరావు, కామేపల్లి దమ్మాలపాటి సత్యనారాయణ లను నియమించటం జరిగినది. వీరందరితో పాటు ఎల్‌డిఎం నియోజకవర్గ కో ఆర్డినేటర్ లు,సత్తుపల్లి బెల్లం శ్రీనివాస్, వైరా మద్దినేని రమేష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విరిగిపోయిన కరెంటు స్తంభం

**బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల పంట పొలం లో త్రీఫేస్ కరెంటు స్తంభం విరిగిపోయి తీగలు కిందికి వేలాడుతున్నాయి. రైతులందరూ కరెంట్ ఆఫీస్ కి వెళ్లి తమ పొలంలో కరెంటు స్తంభం విరిగిపడిపోయి తీగలు వేలాడుతున్నాయి అని ఫిర్యాదు చేసి రెండు నెలలైనా ఇంతవరకూ ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తంచ ఏశారు. వెంటనే విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని వేసి వైర్లను సరి చేయాలని రైతులు మేకల మోహనరావు, ఎమ్ వెంకన్న, బజాన నాగేశ్వరరావు కె. వేంకటరావు ఎమ్ పవన్ కోరారు.

# జైలుకు వెళ్లిన యువకులకు ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం







**కురవి జూలై 23 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనలో భాగంగా అక్రమంగా జైలుకు పంపింపిన యువకులకు ఎల్ హెచ్ పి ఎస్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను చంపగలరేమో కానీ ప్రశ్నను చూపలేరని అన్నారు.రెడ్యానాయక్ కు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.గత 30 సంవత్సరాల నుండి డోర్నకల్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రధానంగా విద్యా ,వైద్యం లో చాలా వెనుకబడివుందని అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యా ,వైద్యం ఉపాధి చాలా అవసరం అని తెలిపారు..కానీ ఈ ప్రాంతంలో గత 30 సంవత్సరాల నుండి అమాయక గిరిజన ప్రజలను మోసం చేస్తూ, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ, ప్రధానంగా చదువుకునే విద్యార్థులు ,యువకులను జైలు పంపిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.డోర్నకల్ నియోజకవర్గంలో ఏం అభివృధి చేశారో సమాధానం చెప్పాలని , అన్నారు.కేవలం మరిపెడ మండలం అభివృద్ధి చేసుకుంటే సరిపోదు అని గుర్తు చేశారు.ఇప్పటివరకు డోర్నకల్ కురవి, నరసింహుల పేట ,వివిధ మండలాల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకుండా విద్యార్థిలను మోసం చేస్తున్నారని అందుకే విద్యార్థులు ,యువకులే, తండాల్లో ప్రశ్నిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా తండాల గ్రామపంచాయతీ కోసం ఆనాడు మీరు అడ్డుకున్నది వాస్తవం కాదాని ప్రశ్నించారు.మీరు నిజమైన ప్రజా సేవకులు అయితే, మీరు చేసేది మంచి పనులే అయితే మీ వెనక పోలీసు బలగాలు ఎందుకని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నియంత పాలనను అదే విధంగా రెడ్యానాయక్ ను కచ్చితంగా ఓడిస్తామని తెలిపారు.ప్రశ్నించే వారిని జైలుకు పంపిన అంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని, ఎంత తొక్కితే అంతా పైకి లేస్తామని తెలిపారు.ఈ సమ్మేళనం లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి గుగులోత్ భీమ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ విష్ణు నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ పార్లమెంట్ ఇంఛార్జి వినోద్ నాయక్,జిల్లా యువజన అధ్యక్షులు రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, ఏడు మండలాల ముఖ్య నాయకులు రంగన్న గౌడ్, మాజీ సర్పంచ్ రామచంద్ర ,మాజీ సర్పంచ్ ఉపేందర్, రాందాస్ నాయక్,భూక్యా హరిలాల్ నాయక్, చందులాల్ నాయక్,భద్రు,మోహన్,సోము, శివ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.